TELTEL/12233

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 34 బుధవారం, నవంబర్ 27 2024, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

### జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం
# కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులదే పాపం
## మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



/హైదరాబాద్,నవంబర్26: జేఎన్జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా

వివరాలు 2లో

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

● రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే ● ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది ● మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సిఎం పని ● దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు.. ● ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ● కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది ● నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం.. ● కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి

● సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్



సిరిసిల్ల, నవంబర్ 26: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు


వివరాలు 2లో

### రోజురోజుకూ పెరుగుతున్న
# చలి తీవ్రత
● సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు



హైదరాబాద్,నవంబర్26: తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది.

వివరాలు 2లో



ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


## ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని పూర్తిగా చదవలేదు : రాహుల్



న్యూఢిల్లీ,నవంబర్26: ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

● త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
● కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు
● త్వరగా పూర్తి చేస్తామని హామీ



న్యూఢిల్లీ,నవంబర్26: రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.

వివరాలు 2లో

# నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు




న్యూఢిల్లీ, నవంబర్ 26 : ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.




● కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం ● రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం
● ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

# ఇచ్చిన మాట ప్రకారం కులగణన

న్యూఢిల్లీ,నవంబర్26: తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది.

వివరాలు 2లో

## రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్

### - మెట్రో విస్తరణపై సిఎంతో చర్చించామన్న ఎన్‌విఎస్ రెడ్డి

/హైదరాబాద్,నవంబర్26: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. మెట్రో రైలు ఏడేళ్లు పూర్తిచేసుకుందని.. ఇది నగర వాసులకే కాకుండా తెలంగాణకు గర్వకారణమని చెప్పారు.'మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం సమయంలో నా దిష్టి బొమ్మలు దహనం చేశారు. అలా చేసినవాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారు. ముంబయి, చెన్నైలో భారీగా ఖర్చు చేసి మెట్రో విస్తరిస్తున్నారు. దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేకపోవడం వల్ల మూడో స్థానంలో ఉన్నాం. విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించాం. మొత్తం మూడు కారిడార్లు విమానాశ్రయానికి కలిపేలా రెండో దశ ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్ చేశాం. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపించాం. మేడ్చల్ వైపు కారిడార్ కోసం డిమాండ్లు వస్తున్నాయి. మెట్రో రైలు కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. రెండో దశ పూర్తయితే మరింత పురోగతి సాధిస్తాం' అని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.

## పరామర్శించటానికి వెళ్తే అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత

### - నియంత పోకడలకు నిదర్శనం సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,నవంబర్26: ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఫుడ్ పాయిజన్‌తో మరణించిన గిరిజన పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళు న్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్‌ను అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం నాడే రాజ్యాంగ హక్కులకు రేవంత్ ప్రభుత్వం తూర్పార పొడస్తోందని విమర్శించారు. నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి సర్కార్ నిదర్శనమని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహరించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుం డా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## ఇచ్చిన మాట ప్రకారం కులగణన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ్ర÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం... కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం

(మొదటి పేజీ తరువాయి)

అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷-దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయి' అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అలాగాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం' అని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్ల బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదనన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని.. కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని.. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని.. నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజైతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని చెబుతున్నారట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఆయన చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.

## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు..

## ఇకపై మద్యం సేవించి వాహనం నడిపితే.... కఠిన చర్యలు తప్పవు...



మన ప్రజా ప్రతినిధి రేణిగుంట మండలం.26.11.2024 రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ. శరత్ చంద్ర . మరియు ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి . ఆధ్వర్యంలో రేణిగుంట పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 12 మందికి ఒక్కొక్కరికి 1100 చొప్పున మొత్తం13200 రూపాయల జరిమానా విధించారు. మరియు రేణిగుంట పట్టణంలో మద్యం సేవించి బండి నడిపిన ఎనిమిది మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున మొత్తం 80 వేల రూపాయలు తిరుపతి మేజిస్ట్రేట్ వారు జరిమానా విధించడం జరిగింది.

## కరకట్ట కాదు రైతుల పాలిట పొలాలకు ఉరికట్ట



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల** రాజన్నసిరిసిల్ల పట్టణంలో మిడ్ మానేరు అనుకుని ఉన్న పొలాలకు నీరు రాకుండా కరకట్టను నిర్మించారు కరకట్ట నిర్మాణం చేసిన తర్వాత కరకట్ట లోపల భాగంలో బ్యాక్ వాటర్ మరియు కరకట్ట లికేజీ వలన గత 6 సంవత్సరాలుగా మా పంటపొలాలు నీటి పాలు అవుతున్నాయని మరియు సిరిసిల్ల డ్రైనేజీ నీరుకూడ ఇక్కడకు వచ్చి చేరుతుందని దినితో మాకు ఎప్పుడు పంట భయంతో వేసుకోవాల్సి వస్తుందని దీనిపై గతంలో పలుమార్లు సిరిసిల్ల ఎమ్మార్వో మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదు ఇప్పుడు కూడా మా ప్రాంతం మొత్తం నీటితో నిండివుంది ఈ కరకట్ట మా పాలిట శాపంగా మారిందని కరకట్ట ఆనుకొని ఉన్న పొలాలు నీట మునిగియని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈప్పటికైనా అధికారులు నాయకులు ప్రత్యేక చొరవ చూపి తమకు న్యాయం చేయాలని రైతులు బూర్ల రవి, బూర్లవీరస్వామి, వంగరి అంజయ్య, తేనుగు రామస్వామి, గూడెం మైసయ్య, వెంకటేశం, భాగయ్య తదితరులు అభ్యర్థిస్తున్నారు.

# రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి






**మన ప్రజా ప్రతినిధి //** ప్రవేశిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదిరాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి –జూనియర్ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం (సిద్దిపేట): దేశ ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిబింబిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువక కేంద్రం, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, పౌరశాస్త్ర అధ్యాపకులు నంట శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడారు. మన రాజ్యాంగాన్ని ప్రజల ద్వారా ఎన్నికైన సభ్యులతో కూడిన రాజ్యాంగ పరిషత్ రూపొందించిందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించినట్లు చెప్పారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశ పరిపాలనకు సంబంధించిన విషయాలన్ని స్పష్టంగా, సవివరంగా రాజ్యాంగంలో లిఖించబడ్డాయన్నారు. ప్రావేశిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదని, రాజ్యాంగ చారిత్రక నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగం ఆమోదించుకున్న రోజైన నవంబర్ 26న భారత ప్రభుత్వం 2015 నుంచి దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు. విద్యార్థులచే రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీని ప్రిన్సిపల్ జెండా ఊపి ప్రారంభించారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించే నినాదాలతో ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ వై కే కార్యక్రమాధికారి కిరణ్, మానిటరింగ్ అధికారి బేతి భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి దరిపల్లి నగేష్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్, అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, కనక చంద్రం, అశోక్, వెంకటరమణ, రఘురాజ్ ,గంగాధర్, రాజ్యలక్ష్మి, రాజశేఖర్, కౌసర్, విజయభాస్కర్, ప్రసాద్, ఫాతిమా, చక్రవర్తి, బేతి శ్రీనివాస్, నవనీత, కొమరయ్య, దాసు, ఖుర్షిద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, కుమారస్వామి, మల్టీపర్పస్, క్రాంతి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

**ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించం**

**ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో విద్యార్థుకు,ప్రభుత్వ హాస్పిటల్లలో రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక జి నర్సింలు నవంబర్ 26** కొల్చారం మండలం పోతన్ శెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని ,వంటలను వండే వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందించాలిప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు.

వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన కు ప్రతి గ్రామం నుండి తరలి రావాలి

**–కూచిమల్ల నాగేష్ మాల మహానాడు మండల అధ్యక్షులు**



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో డిసెంబర్ 1 న జరగబోయే మాలల సింహగర్జనకు మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మాలలు అంటే మంచికి,వీరత్వానికి, మేధ సంపత్తికి ప్రతీక అని అలాంటి మాలల మహోన్నతమైన చరిత్రకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవాలని అన్నారు. మాలలకు దక్కాల్సిన రిజర్వేషన్ల ఫలాలు దక్కకుండా చేసి అణచివేయాలని చూస్తున్నారని,ఇది మాలల అస్తిత్వానికి, ఉనికికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మహర్ వీరుల పోరాటస్ఫూర్తితో డిసెంబర్ 1 న పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహగర్జన కార్యక్రమానికి మాల కుటుంబ సభ్యులు నేను సైతం అంటూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత మాలల అందరిపై ఉందన్నారు. కావున ఈ సభకు అందరూ తరలివచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి,కేంద్ర ప్రభుత్వానికి మాలల ఐక్యతను, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాలని కోరారు.

# ఏ జే ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం అందజేత



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ పాపయ్య అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ దీనస్థితిని తెలుసుకొని సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగిలి పాక గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

## గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధా



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 26-11-2024,** ప్రభుత్వము ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధా పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా ప్రభుత్వము ఐదు నెలల యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నదని అందులో భాగంగా పశువుల షెడ్లు, కోళ్ల ఫారం షెడ్లు, నీటి తొట్లు (అజోల్ల), వర్మి కంపోస్టు, నాడెప్ కంపోస్ట్, ఇంకుడు గుంతల నిర్మాణం, అంగన్వాడి భవన నిర్మాణము, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, చెక్ డ్యాముల నిర్మాణం, మెటల్ రోడ్డు నిర్మాణము, ఫారం ఫండ్స్, వర్షపు నిల్వ నీటి తొట్లు, వంటి పనులు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు అర్హులైన రైతులు మరియు ప్రజలు ఉపాధి పనులను సద్వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎరుకల రాజు కు మంజూరైన ఇంకుడు గుంత పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బుడ్డ ప్రదీప్, సి ఏ స్వామి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**పూలదండవేసి నివాళులు అర్పించిన పంచాయతీ కార్యదర్శి రాధా**



**మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 26,** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయి పేట్ గ్రామం లో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి ఆత్మ. రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగానికి తుది ఆమోదం తెలిపింది, ఈ రోజును 'రాజ్యాంగ దినోత్సవం'గా పిలుస్తారు. అని అన్నారు,భారత రాజ్యాంగం కేవలం చట్టాల సముదాయం కాదు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను పొందుపరిచే పత్రం. అయితే, మన సమాజంలోని కొన్ని ప్రతికూల విషయాల చరిత్రను చూసిన తర్వాత, ఈ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందని అన్నారు,.ట స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో, కుల వివక్ష, లింగ అసమానత, ఆర్థిక అసమానత మరియు అంటరానితనం యొక్క చీకటి కాలం ఉంది. ఈ ఇబ్బందులపై రాజ్యాంగం బలమైన వెలుగునిచ్చింది. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం భారతీయ సమాజానికి సమానమైన జీవన విధానాన్ని అందించింది. కుల అసమానత మరియు అంటరానితనాన్ని తొలగించడానికి, రాజ్యాంగం 14, 15 మరియు 17 అధికరణలలో ప్రతి ఒక్కరికీ సమానత్వం మరియు అంటరానితనాన్ని పరిష్కరించే హక్కును ఇచ్చింది. ఆర్థిక అసమానతను తగ్గించడానికి ఇది దేశానికి విధాన మార్గదర్శకాలను ఇచ్చింది, ఇది వెనుకబడిన ప్రజలకు రిజర్వేషన్లు, విద్య మరియు ఉపాధి అవకాశాలను అందించింది మరియు వారు తమను తాము అభివృద్ధి చేసుకునేందుకు వీలు కల్పించింది.అన్నారు, షెడ్యూల్డ్ కులాలు–షెడ్యూల్డ్ తెగలు మరియు అణగారిన సామాజిక వర్గాలకు ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి రాజ్యాంగం కృషి చేసిందని మైనారిటీల హక్కులను పరిరక్షించడం వల్ల వారి సంస్కృతి, భాష, విద్యను కాపాడుకునే హక్కు వారికి కల్పించిందని అన్నారు,

భారత రాజ్యాంగంలోని బలం వల్లే నేడు మనం ఆచరణీయ ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తున్నాం. కాబట్టి మనమందరం రాజ్యాంగాన్ని గౌరవించాలి మరియు దాని ప్రాథమిక సూత్రాలను గౌరవించాలి. మన భారతదేశ ఉజ్వల భవిష్యత్తు ఈ సూత్రాలపై ఆధారపడి ఉందన్నారు,

మన భారత రాజ్యాంగం: అందరికీ న్యాయం, అందరికీ సమానత్వం మరియు అందరికీ గౌరవం.ఇస్తుందన్నారు,ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ బుడ్డ ప్రదీప్ కుమార్, సి ఏ, స్వామి,గ్రామ యూవకులు తదితరులు పాల్గొన్నారు,



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రెడ్డి వారి గురువారెడ్డి....

**మన ప్రజా ప్రతినిధి ఏర్వేడు మండలం.** ఏర్వేడు మండలం బందారుపల్లి గ్రామంలో అమృత్ సరోవర్ వద్ద భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు ఉత్సవాలను ఘనంగా జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ అధికారులు కూలీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రెడ్డివారి గురువారెడ్డి హాజరై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం గురవారెడ్డి మాట్లాడుతూ 1949 నవంబర్ 26వ తారీఖున భారతదేశ కోసం సార్వభౌమత్వం కాపాడడం కోసం పౌరుల హక్కులు కాపాడడం కోసం దేశం కోసం సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు ఇవ్వాలని ఆలోచనతో గౌరవ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అదేవిధంగా దేశ పౌరులందరికీ ప్రజాస్వామ్య ఫలాలు అందాలనే లక్ష్యంతో ఈ రాజ్యాంగాన్ని తయారు చేయడం మరి ఈనాటికి 75 సంవత్సరాల పూర్తి చేసుకోవడం సందర్భంగా ఆ యొక్క రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటూ ముందుకు నడవాలని ప్రజలందరినీ కోరుతూ ఈ గణతంత్ర భారత ప్రజాస్వామ్య దేశంలో పౌరులు అభివృద్ధి చెందాలని అటువంటి ప్రజాస్వామ్య స్ఫూర్తిని పునికిపుచ్చుకున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వర్గాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ విఆర్ఓ మనీ సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పార్టీ నాయకుల శంకర్ రెడ్డి ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రంధాలయ చైర్మన్గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**రైతులకు పథకాలను అందేలా చూడాలి**
**రైతులకు 31 వేల కోట్ల రుణమాఫీ**
**వరి ధాన్యం కొనుగోలు వేగవంతం**
**ప్రతి మండల కేంద్రంలోనూ గ్రంధాలయం**
**ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందిస్తాం**
**తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్** దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్పల్లి, మేడ్చల్ నియోజకవర్గం పర్యటించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు అలాగే మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్, నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి తదితరులతో కలిసి పాల్గొన్నారు. రెండు కోట్ల 34 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు కూకట్పల్లితాసిల్దారుకార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావుతో కలిసి 504 మంది మహిళలకు ఐదు కోట్ల పైచిలుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని చెప్పారు. రైతులకు రుణమాఫీలో భాగంగా 31 వేల కోట్ల నిధులతో రెండు లక్షల రుణాలను మాఫీ చేసిన్నట్లు చెప్పారు. సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణమాఫీ జరగలేదని త్వరలోనే అది పూర్తవుతుందని అన్నారు. ప్రస్తుతం ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ కొనువులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లు ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. సామాజిక ఉద్యమానికి అభివృద్ధికి చైతన్యానికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పడుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల ను సందర్శించేట్లు అలవర్చుకోవాలని సూచించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ ఒకే జిల్లా గ్రంథాలయం సంస్థ ఉందని, ప్రస్తుతం రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలకు సైతం ప్రత్యేక జిల్లా గ్రంథాలయాల సంస్థలను ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్లను నియమించినట్లు చెప్పారు. రైతులకు మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించి ఉత్పత్తులను పెంచాలన్నారు. మూడు జిల్లాలలోని జిల్లా గ్రంథాలయ సంస్థలలో ఉన్న నిధులతో అన్ని మండలాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి పుస్తక పఠనం అలవాటు పెంచాలన్నారు. గతంలో మాదిరి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం నిధులు ఆలస్యం కాకుండా వెంటనే అందేట్లు అధికారులకుఆదేశిస్తున్నామన్నారునూతన పాలకమండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో

రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, రాష్ట్ర మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి తదితరులతో కలిసి పాల్గొన్నారు. రెండు కోట్ల 34 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు కూకట్పల్లితాసిల్దారుకార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావుతో కలిసి 504 మంది మహిళలకు ఐదు కోట్ల పైచిలుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని చెప్పారు. రైతులకు రుణమాఫీలో భాగంగా 31 వేల కోట్ల నిధులతో రెండు లక్షల రుణాలను మాఫీ చేసిన్నట్లు చెప్పారు. సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణమాఫీ జరగలేదని త్వరలోనే అది పూర్తవుతుందని అన్నారు. ప్రస్తుతం ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ కొనువులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందేటట్లు ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. సామాజిక ఉద్యమానికి అభివృద్ధికి చైతన్యానికి గ్రంథాలయాలు ఎంతో తోడ్పడుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల ను సందర్శించేట్లు అలవర్చుకోవాలని సూచించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ ఒకే జిల్లా గ్రంథాలయం సంస్థ ఉందిదని ప్రస్తుతం రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలకు సైతం ప్రత్యేక జిల్లా గ్రంథాలయాల సంస్థలను ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్లను నియమించినట్లు చెప్పారు.

రైతులకు మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించి ఉత్పత్తులను పెంచాలన్నారు. మూడు జిల్లాలలోని జిల్లా గ్రంథాలయ సంస్థలలో ఉన్న నిధులతో అన్ని మండలాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి పుస్తక పఠనం అలవాటు పెంచాలన్నారు. గతంలో మాదిరి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం నిధులు ఆలస్యం కాకుండా వెంటనే అందేట్లు అధికారులకుఆదేశిస్తున్నామన్నారు

తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం వ్యవసాయ అభివృద్ధి

మేడ్చల్ మార్కెట్ కమిటీ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కు శుభాకాంక్షలుతెలియజేశారు. అనంతరం కండ్లకోయలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్,తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభా రాణి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొల్లాన్ హనుమంత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపాతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్,మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ ఛైర్మెన్ దీపాక నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు





**రేణిగుంట: మండలం. మన ప్రజా ప్రతినిధి.** 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు సర్పంచ్ నగేషం,ఎస్సీ ఎస్టీ నాయకుడు తులసిరాజన్,మండల కో ఆప్షన్ నెంబర్ హాసన్ సాహెబ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ దేశంలో ఇప్పటినుంచి సంవత్సరం పాటు రాజ్యాంగ వజ్రోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తా ఉందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. రాజ్యాంగ నిర్మాణం కోసం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని పేర్కొన్నారు. అందరూ కలిసి అంబేద్కర్ కు నివాళులు అర్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర,రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోండి.... ఎం జి రెడ్డి



**రేణిగుంట మండలం. మన ప్రజా ప్రతినిధి.** రేణిగుంట గ్రామపంచాయతీలో బుధవారం ఉదయం 10 గంటలకు ఉచిత హెూమియో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతోంది ఇందుకుగాను రేణిగుంట పట్టణ ప్రజలు ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసి తమ ఆరోగ్య సమస్యలను తెలిపి పరిష్కరించుకోవాల్సిందిగా రేణిగుంట తెలుగుదేశం యువ నాయకుడు ఎంజీ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు వృద్ధులు, పిల్లలకు, వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మంచి వైద్య సూచనలు వైద్యాధికారి ద్వారా అందించి ఉచితంగా మందులను కూడా ఇస్తారని తెలిపారు

## రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉంది

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు**
**డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరిగే మాలల సింహగర్జన విజయమార్గం చేయాలి**



**మన ప్రజాప్రతినిధి నల్గొండ జిల్లా** ప్రపంచంలోనే మహెూన్నతమైన భారత రాజ్యాంగాన్ని మనువాదుల కుట్రల నుంచి రక్షించుకోవాలసిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరునిపై ఉందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ లకుమాల మధుబాబు అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాల మహానాడు నల్గొండ జిల్లా కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాలమధుబాబు అధ్యక్షతన 75వ రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు, భారత భూమిపై ఉన్న ప్రతీ జీవి, నిర్జీవికి రక్షణ, స్వేచ్ఛ, సమాన హక్కులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వార కల్పించారని తెలిపారు. ఈలాంటి మానవీయ రాజ్యాంగాన్ని మనువాద శక్తులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకుంటున్నారని విమర్శించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కో చైర్మన్లు సంద యాదగిరి, నామ చక్రవర్తి, రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ లింగం పిచ్చయ్య, తో కలిసి డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాదులో ఫర్ డే గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన కు సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభకు మాలలంతా ఐక్యంగా కలిసివచ్చి ఇంటికోమనిషి ఊరికో బండి లెక్కన కదలి రావాలని సింహ గర్జన సభను విజయవంతం చేసి మాలల ఐక్యతను చూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షం, నల్లగొండ నియోజకవర్గ కో కన్వీనర్ అన్నిమల లింగస్వామి, నాగార్జునసాగర్ నియోజకవర్గ కో కన్వీనర్ అన్నిమల్ల డిండిప్రసాద్, నల్గొండ మండల కన్వీనర్ బోగిరి రామకృష్ణ, గుర్రంపోడు మండల కన్వీనర్ ముసుకు పృథ్వి, కనగల్ మండల కో కన్వీనర్ జక్కనితీష్ పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 26.** ఖమ్మం జిల్లా 26-11-24(మంగళవారం )- తల్లాడ మండలం ,పినపాక గ్రామం లో మూడు లక్షల ప్రభుత్వ నిధులతో పౌల్ట్రి షెడ్ ( కోళ్ల ఫారం షెడ్ ) కు భూమి పూజ చేసి శంకుస్థాపన చేసారు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజాపాలన - విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుంది అని తెలియజేసారు... పినపాక గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం లో చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులను గ్రామ ప్రజలకు వివరించారు... కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం లో చేసిన సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి గురించి సంతృప్తి చెందుతూ, ప్రజలకు అందిన,అందుతున్న పథకాలు గురించి వివరించారు... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంవత్సర పాలనా కాలంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు సంతృప్తిగా ఆనందంగా ఉన్నారు అని తెలియజేసారు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ... ఈ కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లి %నావీజ% చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులురఘుపతి రెడ్డి,గుర్రం శ్రీను,విరారెడ్డి,జనార్దన్ రెడ్డి, శరత్, వడ్డే రామారావు,తల్లాడ మండలం,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు...

## సి ఇ ఐ ఆర్ పోర్టల్ మిస్సింగ్ అయిన ఫోన్స్ ను అందచేసిన ఎస్ ఐ జి,చైతన్య కుమార్ రెడ్డి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట నవంబర్ 26,** మెదక్ జిల్లా చేగుంట మండలం కేంద్రం లో ఉన్న పోలీస్ స్టేషన్ లో నేడు సి ఇ ఐ అర్ పోర్టల్ ద్వారా మిస్సింగ్ అయిన 5 స్మార్ట్ ఫోన్లను గుర్తించి, బాధితులకు అందజేసిన చేగుంట ఎస్సై జి, చైతన్య కుమార్ రెడ్డి .ఇట్టి విషయంలో కర్తవ్య నిర్వహణలో బాద్యతగా పని చేసినందుకు కానిస్టేబుల్ జి, భాస్కర్ ను ఎస్ ఐ, చైతన్య కుమార్ రెడ్డి అబినందించినారు,

## ప్రపంచ,దేశ రాజకీయాలలో కమ్యునిస్ట్ లే ప్రత్యామ్నాయ: నున్నా నాగేశ్వరరావు (సీపీఎం జిల్లా కార్యదర్శి)




**పెనుబల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 26.** ఖమ్మం జిల్లా పెనుబల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 26.ప్రపంచం, దేశంలో కమ్యూనిస్టు లే ప్రత్యామ్నాయం అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.ఘనంగా సీపీఎం13 వ డివిజన్ మహాసభ జరిగింది.నూతన ఉత్తేజంతో భారీ ప్రదర్శన చేసారు కామ్రేడ్లు.జెండా ఆవిష్కరణ చేసారు సీనియర్ నేత మామిళ్ళ వెంకటేశ్వరరావు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారంలో చొరవ చూయించాలని భూక్యా వీరభద్రం(సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు) అన్నారు.పార్టీ బలోపేతానికి పార్టీ సభ్యులు సైనికులులాగా పని చేయాలి అని మాచర్ల భారతి(సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు) అన్నారు .డివిజన్ కార్యదర్శిగా శీలం సత్యనారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివరాల్లోకి వెళితే నేడు ప్రపంచ,దేశ రాజకీయాలలో కమ్యునిస్టులే ప్రత్యామ్నాయ%శీ% అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వి.ఏమ్.బంజర గ్రామంలో గల సప్తపది పంక్షన్ హాలులో అమరజీవి మోరంపూడి పుల్లారావు నగర్ లో జరిగిన సీపీఎం సత్తుపల్లి డివిజన్ 13 వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నున్నా మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ప్రజలు ఎర్రజెండాల వైపు చూస్తున్నారని పెట్టుబడిదారి పాలనకు వ్యతిరేఖంగా అగ్ర దేశమైన అమెరికాలో వీధుల్లోకి ప్రజలు వచ్చి నిరసన ప్రదర్శనలు చేస్తున్నారని,భారతదేశంలో ఇటీవల కొన్ని రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో సీపీఎం అభ్యర్థులను గెలిపించారని తెలిపారు.దేశంలో మోడీ సర్కారుపై రైతులు చేసిన పోరాటం మరువలేనిదని, మెడలు వంచి నల్లచట్టాలను పారదోలిన ఘనత రైతు సంఘాలదని ఆ స్పూర్తితో సత్తుపల్లి నియోజకవర్గంలో పోరాటాలు నిర్వహించాలని సీపీఎం శ్రేణులకు పిలుపునిచ్చారు.అనంతరం పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను,ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికోదిలిసిందని సమస్యల పరిష్కారం కోసం చొరవ చూయించాలని డిమాండ్ చేశారు.ముగింపు లో సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ సీపీఎం పార్టీ బలోపేతానికి పార్టీ సభ్యులు సైనికులులాగా పని చేయాలని కోరారు.19 మందితో నూతన డివిజన్ కమిటి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన సీనియర్ నేత శీలం సత్యనారాయణరెడ్డి ను మహాసభ సత్తుపల్లి డివిజన్ నూతన కార్యదర్శిగా ఎన్నుకోగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరిచయం చేశారు.ముందుగా వి.ఏమ్.బంజర లో గల సీపీఎం పార్టీ కార్యాలయం నుండి పంక్షన్ హాలు వరకు నాలుగువందల మంది సీపీఎం కార్యకర్తలతో నూతన ఉత్తేజంతో ఎర్ర జెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు.మహాసభల ప్రారంభ సూచకంగా పార్టీ జెండా ను సీనియర్ నేత మామిళ్ళ వెంకటేశ్వరరావు ఆవిష్కరణ చేశారు.ఈ మహాసభలలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు, మోరంపూడి పాండురంగారావు,జాజిరి శ్రీనివాస్,మాదినేని రమేష్,గాయం తిరుపతిరావు,కొలికపోగు సర్వేశ్వరరావు,జాజిరి జ్యోతి, మాదాల వెంకటేశ్వరరావు,అయినాల రామలింగేశ్వరరావు, అర్వపల్లి జగన్మోహన్ రావు,మల్లూరు చంద్రశేఖర్,కొత్తా సత్యనారాయణ,అర్వపల్లి గోపాలరావు,మిట్టపల్లి నాగమణి,శీలం పకీరమ్మ, సీనియర్ నేత తాతా భాస్కరరావు,రావుల రాజబాబు,పాకలపాటి ఝాన్సీ,నల్లమల అరుణ్ ప్రతాప్,తాండ్ర రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులు బాధలను తెలుసుకున్న.. చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని...





ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.చంద్రగిరిలో చిరు వ్యాపారస్థులతో ఆత్మీయ సమావేశం.చిరు వ్యాపారస్థుల ఆత్మీయ సమావేశంకు విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శాలువాతో ఘన స్వాగతం పలికిన చిరు వ్యాపారస్థులు.ఆత్మీయ సమావేశంకు విచ్చేసిన స్థానిక ప్రజలకు, నాయకులు కార్యకర్తలకు,వ్యాపారస్థులకు పేరు పేరునా నమస్కారాలు.చంద్రగిరి అభివృద్ధి కి ముందుకు వచ్చిన వ్యాపారస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు.అనంతరం మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు 2నిమిషాలు మౌనంపాటిస్తూ నివాళులు అర్పించారు చంద్రగిరి మండలంలో గోవింద ధామం, రోడ్ వైడింగ్, మినీ బస్సు డిపో, యువతకు సాఫ్ట్ వేర్, బ్రహంగారి వద్ద కోనేరు పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టిన స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని పార్టీలకు అతీతంగా అభివృద్ధికి ముందుకు వెళ్లాలని ప్రజలను కోరారు.రోడ్డు వైడింగ్ ఇరు వైపులా సమానంగా తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.కొన్ని సంవత్సరాలుగా చంద్రగిరి అభివృద్ధి నోచుకోలేదు.గత పాలకులు అభివృద్ధి చేస్తానని ప్రోలోభాలు పలికారుఅభివృద్ధి చేసింది శూన్యంశ్రీకృష్ణ దేవరాయలకోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం.చిన్న, మధ్యతరగితి వ్యాపారస్తులకు నష్టం కలగకుండా న్యాయం చేస్తాం.ముందుగా రెవెన్యూ, %=ఒదీ% శాఖ, పంచాయతీ అధికారులు కలసి ప్రతి పాదనలు ఏర్పాటు చేస్తారు.చంద్రగిరి పట్టణంలో మినీ ఆడిటోరియం ఏర్పాటుకు స్థలం సేకరణ.చంద్రగిరి అభిరుద్ధిలో శ్రీ క్రిష్ణ దేవరాయలు విగ్రహం ఏర్పాటు కృషి చేస్తాం.గతంలో ఎలక్షన్ సమయంలో చెప్పినట్టు నాని అందరివాడు.
అనంతరం వ్యాపారుల నుంచి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని వ్యక్తిగతంగా నాతో మాట్లాడాలని అనుకుంటే ఇంటికి వచ్చి మాట్లాడవచ్చు అని వ్యాపారస్తులు తెలిపారుఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న పోలీసు అన్న......



**రేణిగుంట మండలం ప్రజా ప్రతినిధి.** అనసంపల్లి వాగులో మంగళవారం గుర్తుతెలియని మహిళ మృతి చెందింది.. శవం బాగా కుళ్లి, ఉబ్బిపోయి ఓ పక్క దుర్వాసన వేద జల్లుతున్న, అవేవీ పట్టించుకోకుండా సాటి మనిషిగా తన విధులను నిర్వహించారు. ఈ నేపథ్యంలో పారిశుధ్య కార్మికులతో కలిసి స్థానిక రేణిగుంట పోలీస్ కానిస్టేబుల్ మణి సదరు మహిళా శవాన్ని వాగు నుండి వెలికి తీసి మానవత్వం చాటుకున్నారు. ప్రజలు పోలీసులు ఒకటేనని, ఫ్రెండ్లీ పోలీస్ కు నిర్వచనం మణి మరో మారు చాటుకున్నారు.. పోలీస్ సేవలు అమోఘమని, స్థానికులు మనీ కానిస్టేబుల్ ని కొనియాడుతూ పోలీస్ అన్న మీ సేవలు శభాష్ అంటున్నారు.

## ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 26 నవంబర్**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో భారతదేశానికి పటిష్టమై రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి విద్యార్థులలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి వారికి రాజ్యాంగ పీఠిక చార్ట్ ప్రదర్శన, ఉపన్యాసాలు, క్విజ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్ మాట్లాడుతూ న్యాయం సమ్మిళిత అభివృద్ధి వైపు దేశాన్ని నడిపించడంలో ప్రాముఖ్యత చూపిస్తుందన్నారు. భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబిస్తుందన్నారు. రాజ్యాంగం దేశం యొక్క బహువచన స్వభావాన్ని గౌరవించడం ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘనీ బిజూ, మహేందర్, రాజేందర్, రేణుక, నాయనా, దివ్య లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు

**జనం మెచ్చిన జననేత ఉప్పల్ ఎమ్మెల్యే పిఏ ఆలేటి రమేష్**






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్** ఒంటిపై తెల్లటి అప్రోన్ (కోటు) మెడలో స్టెతస్కోప్ 'డాక్టర్ సాబ్'.. 'డాక్టరమ్మా' అనే పిలుపు.. ఇది అరుదైన.. అపురూపమైన అనుభూతి. సామాన్యుడికి కలగనే స్థాయి కూడాలేని ఖరీదైన కోర్సు.. పేదలకు అందని పెద్ద చదువు.. డబ్బున్నోళ్లకు మాత్రమే అందివచ్చే చదువు అది.. ఒకవేళ తమ బిడ్డలను డాక్టర్ చేయాలని సంకల్పిస్తే లక్షలు పోసి ప్రైవేట్లో సీటు కొనడం.లేదంటే బ్యాంకు రుణాలు తీసుకొని.. పోగేసిన పదోపరకో ఖర్చుచేసి ఎంబీబీఎస్ చదివించేందుకు విదేశాలకు పంపించాల్సిందే. కానీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో మన పిల్లలకు మనదగ్గరే పైసా ఖర్చు లేకుండా డాక్టర్లయ్యే సువర్ణావకాశం కలిగింది. అలాంటి వారికి అండగా ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు పెద్ద దిక్కుగా పేదింటి విద్యార్థులకు అండగా ఎంబిబిఎస్ సీటు సాధిస్తే చాలు ఎంబీబీఎస్ చదువుకి అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్నారు .డాక్టర్ కావాలనే పేదింటి విద్యార్థుల కలను సాకారం చేస్తున్నడు బండారి లక్ష్మారెడ్డి.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరుగుతుంది. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని బండారి లక్ష్మారెడ్డి అంటున్నారు. దాదాపు 30 మంది విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.
బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి రాజసాన్ని వారసత్వంగా తీసుకున్నా జనం కోసం వచ్చాడు.ఉప్పల్ నియోజ కవర్గ ప్రజల బాధలు తెలిసిన నాయకుడిగాచిరు నవ్వే తన ఆయుధంగా నమ్మిన వాళ్ళ కోసం జనం లోకి వచ్చాడు.ఎమ్మెల్యే గా గెలిచి ఉప్పల్ నియో జకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ ఎంతో మందికి ఆపద్బాం ధవుడిగా నిలుస్తున్నాడు.మౌనం, సహనం, ఓర్పు, చిరు నవ్వు తన ఆయుధాలుగా జనం కోసం వచ్చాడుబండారిలక్ష్మారెడ్డి .జీవితంలో అనుకున్నది సాధించడానికి..సహనంతో ఎదురు చూస్తూసహనశీలిగా గుర్తింపు తెచ్చుకుని మనుషుల్లో అత్యుత్తముడిగా ఎదిగి.ఓర్పు గలవాడు మేరుపర్వతంతో పాల సముద్రాన్ని మథించగలవని నిరూపించేలా చేసి ఎంఎల్ఏ గా గెలిచాడు.ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసి గన్మెన్లు వద్దు అని ప్రజలే నాకు గన్మెన్లు అని 119 మంది ఎంఎల్ఏ లో గమ్మెన్లు లేని ఏకైక ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి అని అలేటి రమేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎం జె పి రఘునాధపాలెం లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా**
రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మహాత్మ జ్యోతిరావు పూలే బాయ్స్ పాఠశాల రఘునాధపాలెం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యాంగం ప్రాముఖ్యతను ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులు వివిధ వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్ పాల్ సంజీవరావు ఏటీపీ లివింగ్టన్ వార్డెన్ నరేష్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది